# ఈనాడు

విజయవాడ 26-8-2022 శుక్రవారం సిటీ సంపుటి 49 . సంచిక 17

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 14

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



SAMSUNG

Galaxy Z Fold4 | Z Flip4




samsung.com

Pre-book now

Follow us on: samsung.com | @SamsungIndia | @SamsungIndia | SamsungIndia | @samsungindia

Re+ Please dispose e-waste and plastic waste responsibly. For more information or for e-waste pick up, please call 1800 40 7267864 or 1800 5 7267864.

Image simulated for representational purpose only. Colour subject to availability.
S Pen Fold Edition sold separately and is only compatible with Z Fold4 and Z Fold3.

Scan and experience the ultimate flex.

Or WhatsApp "Hi" to 9870-494949 to pre-book at Samsung Exclusive Stores.

Cheil-12936/22



(c) eenadu

SAMSUNG

# Galaxy Z Flip4




samsung.com

## Pre-book now and get ready to Flip at ₹ 49999*

| | |
|---|---|
| Retail price | ₹ 89999^ |
| Exchange value of old device | ₹ 33000^^ |
| Upgrade bonus or bank cashback | ₹ 7000~ |
| **Own Z Flip4 now at** | **₹ 49999*** |

+



**Galaxy Watch4 Classic**** worth ~~₹ 31999~~ at ₹ 2999

**Samsung Care+** worth ~~₹ 11999~~ at ₹ 6000

**Offer valid till September 1, 2022**

Follow us on: samsung.com | @SamsungIndia | @SamsungIndia | SamsungIndia | @samsungindia

Re+ Please dispose e-waste and plastic waste responsibly. For more information or for e-waste pick up, please call 1800 40 7267864 or 1800 5 7267864.

Image simulated for representational purpose only. Colour subject to availability. *T&C apply. ^Retail price for Z Flip4 128GB | 8GB. Price is inclusive of all taxes.
^^Approximate value. Exchange at the discretion of retailer. ~Cashback provided by issuer at its sole discretion. Final pricing is subject to dealer discretion.
**Watch4 Classic 42mm BT with Z Flip4.

Scan and experience the ultimate flex.

Or WhatsApp "Hi" to 9870-494949 to pre-book at Samsung Exclusive Stores.

Cheil-12936/22



## యుఎస్ ఓపెన్ నుంచి జకోవిచ్ ఔట్

**న్యూయార్క్:** అనుకున్నట్లే జకోవిచ్ యుఎస్ ఓపెన్‌లో ఆడబోవట్లేదు. కరోనా టీకా వేసుకోని వారికి అమెరికాలోకి ప్రవేశం లేక పోవడంతో అతడు టోర్నీకి దూరమయ్యాడు. తాను టోర్నీ నుంచి వైదొలుగుతున్నట్లు జకోవిచ్ ట్విట్టర్లో చెప్పాడు. "యుఎస్ ఓపెన్ కోసం నేను అమెరికా వెళ్లలేకపోతున్నా. మళ్లీ ఆ టోర్నీలో తలపడే అవకాశం కోసం వేచి చూస్తా" అని ట్వీట్ చేశాడు. యుఎస్ ఓపెన్ సోమవారం ఆరంభం కానుంది. టీకా వేసుకోని కారణంగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో కూడా జకోవిచ్ పోటీపడలేకపోయిన సంగతి తెలిసిందే. 21 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జకోవిచ్.. అత్యధిక టైటిళ్ల రికార్డులో నాదల్ (22) కంటే వెనక ఉన్నాడు. 2011, 2015, 2018లో యుఎస్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన జకోవిచ్ మరో ఆరుసార్లు ఇక్కడ రన్నరప్‌గా నిలిచాడు.

## కొవినిచ్‌తో సెరెనా తొలిపోరు

**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ తర్వాత కెరీర్‌కు వీడ్కోలు చెప్పనున్న అమెరికా దిగ్గజం సెరెనా విలియమ్స్ మహిళల సింగిల్స్ తొలి మ్యాచ్‌లో కొవిచ్ (మాంటెనిగ్రో)తో తలపడనుంది. ఈ సోమవారం ప్రారంభం కానున్న ఈ టోర్నీ డ్రాను గురువారం యుఎస్ టెన్నిస్ సంఘం విడుదల చేసింది. టాప్‌సీడ్‌గా బరిలో ఉన్న ఇగా స్వైటెక్ (పోలెండ్) తొలి రౌండ్లో జాస్మిన్ (ఇటలీ)తో పోటీపడనుంది. పురుషుల సింగిల్స్‌లో రింకీ (ఆస్ట్రేలియా)తో రెండో సీడ్ రఫెల్ నాదల్ ఆడనుండగా.. కుజ్లోవ్ (అమెరికా)తో డిఫెండింగ్ ఛాంపియన్, టాప్‌సీడ్ మెద్వెదెవ్ (రష్యా) తలపడనున్నాడు. ఎనిమిదో సీడ్ హర్కాజ్ (పోలెండ్).. ఓటీ (జర్మనీ)తో, బెజ్ (అర్జెంటీనా)తో మూడోసీడ్ అల్కారస్ (స్పెయిన్) ఢీకొంటున్నాడు.

## యుకి ముందంజ

**న్యూయార్క్:** భారత స్టార్ ఆటగాడు యుకి బాంబ్రి యుఎస్ ఓపెన్ క్వాలిఫయర్స్‌లో ముందంజ వేశాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో యుకి 7-6 (7-4), 6-4తో అల్బోట్ (మాల్డోవా)పై విజయం సాధించాడు. మరోవైపు రామ్‌కుమార్ రామనాథన్, సుమిత్ నగాల్ తొలి రౌండ్లోనే ఓడారు. రామ్‌కుమార్ 3-6, 5-7తో బ్రూనో కుజ్‌హరా (అమెరికా) చేతిలో.. సుమిత్ 6-7 (2-7), 4-6తో పోస్‌పిసిల్ (కెనడా) చేతిలో పరాజయం చవిచూశారు.

## భారత్, పాక్ మ్యాచ్‌కు మరిన్ని టికెట్లు

**దుబాయ్:** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తారు. ఇక ప్రపంచకప్‌లో ఆ జట్ల మధ్య పోరు చూసేందుకు జనాలు ఎగబడతారు. దీంతో ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో ఆరంభమయ్యే టీ20 ప్రపంచకప్‌లో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడైన సంగతి తెలిసిందే. అక్టోబర్ 23న ఎంసీజీలో జరిగే ఆ మ్యాచ్ కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో టికెట్లకు అందుబాటులోకి తేగా.. అయిదు నిమిషాల్లోనే అయిపోయాయి. ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మరో 4000 వేల మందికి ఈ మ్యాచ్ చేసే అవకాశాన్ని ఐసీసీ కల్పించింది. నిలబడి మ్యాచ్ వీక్షించేందుకు వీలుగా 4000 స్టాండింగ్ రూమ్ టికెట్లను గురువారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. సుమారు రూ.1,667 ధరతో విక్రయిస్తున్న ఈ టికెట్లలో మొదట వచ్చిన వాళ్లకే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఐసీసీ తెలిపింది. "అక్టోబర్ 23న భారత్, పాక్ మ్యాచ్‌ను వీలైనంత ఎక్కువ మంది అభిమానులు చూసేలా ఈ టికెట్లను విడుదల చేశాం. ఐసీసీ ఆతిథ్యం, ప్రయాణ కార్యక్రమాల ద్వారా కూడా పరిమిత సంఖ్యలో ప్యాకేజీలు పొందవచ్చు. ఈ టీ20 ప్రపంచకప్‌లో మిగతా మ్యాచ్‌లకూ టికెట్లు కొనుగోలు చేయవచ్చు. టికెట్ ధర పిల్లలకు అయిదు డాలర్లు, పెద్దవాళ్లకు 20 డాలర్ల నుంచి మొదలవుతోంది. ఫైనల్ టికెట్లూ ఇంకా అందుబాటులో ఉన్నాయి" అని ఐసీసీ తెలిపింది. ఆరంభ మ్యాచ్‌కు ముందు కూడా మరోసారి టికెట్లను విక్రయించే అవకాశం ఉంది.

**22** ఆసియా కప్‌లో భారత్ తరపున ఇప్పటివరకు జడేజా పడగొట్టిన వికెట్లు. ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన టీమ్ఇండియా బౌలర్లలో అతను మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు.

బుమ్రా లేడు.. షమికి చోటు లేదు. యువ పేసర్లు అర్ష్‌దీప్, అవేష్ ఖాన్ ఈ ఏడాదే అంతర్జాతీయ క్రికెట్లో అరంగేంట్రం చేశారు. పెద్దగా అనుభవం లేని పేస్ బౌలింగ్ దళాన్ని ఆసియాకప్‌లో నడిపించే బాధ్యత ఇప్పుడు జట్టులో ఏకైక సీనియర్ ఫాస్ట్‌బౌలర్ అయిన భువీదే. స్పిన్ విభాగం పటిష్ఠంగానే ఉన్నా.. ఫాస్ట్‌బౌలింగ్ మాత్రం కలవరపెడుతోంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌కు కళ్లెం వేసి టైటిల్ నెగ్గాలనుకుంటున్న భారత్‌కు ఈ పేసర్ల ప్రదర్శన చాలా కీలకం. వీళ్లు టోర్నీలో ఎలా రాణిస్తారో మరి!



భువనేశ్వర్

# బౌలర్లు ఏం చేస్తారో?

ఈనాడు క్రీడావిభాగం



అర్ష్‌దీప్



హార్దిక్ పాండ్య



అవేశ్ ఖాన్

**ఆ**సియాలోని అగ్రశ్రేణి క్రికెట్ జట్ల మధ్య పోరాటానికి శనివారమే తెరలేవనుంది. ఆసియా కప్‌నకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచే భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ ఆదివారం జరుగుతుంది. డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్లో జరిగే ఈ టీ20 టోర్నీలో దాయాదితో టీమ్ఇండియా మూడు సార్లు తలపడే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ రోహిత్ సేన టైటిల్ నిలబెట్టుకోవాలంటే పాక్ అడ్డంకిని దాటాల్సిందే. మరి ఇంతటి ప్రతిష్ఠాత్మక పోరులో భారత బౌలర్లు ఎలాంటి ప్రదర్శన చేస్తారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా పెద్దగా అనుభవం లేని ఇద్దరు పేసర్లు తీవ్ర ఒత్తిడిని దాటుకుని ఎలా రాణిస్తారన్నది చూడాలి. తొలి మ్యాచ్‌లో నెగ్గి భారత్ శుభారంభం చేయాలంటే పేసర్లు ఉత్తమ ప్రదర్శన చేయాల్సిందే. గతేడాది టీ20 ప్రపంచకప్‌లో భారత్‌పై పాక్ 10 వికెట్ల తేడాతో గెలిచిందంటే అందుకు బౌలర్ల వైఫల్యమే ప్రధాన కారణం. ఆ మ్యాచ్‌లో మన బౌలర్లు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు.

**కెరీర్‌కే కీలకం..:** భారత్, పాక్ మ్యాచ్ అంటే కేవలం రెండు దేశాలకే కాదు ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్లోనూ ఎంతో ఆసక్తి ఉంటుంది. ఎన్నో భావోద్వేగాలు.. మరెంతో ఒత్తిడి ఉండే ఈ మ్యాచ్‌లో రాణించే ఆటగాళ్లు దేశానికి హీరోలుగా నిలుస్తారు. కానీ అదే మ్యాచ్‌లో పేలవ ప్రదర్శనతో జట్టు ఓటమికి కారణమైతే మాత్రం అది ఆ క్రికెటర్ల భవిష్యత్‌పైనే ప్రభావం చూపుతుందనడం అతిశయోక్తి కాదు. భువనేశ్వర్ కుమార్, అర్ష్‌దీప్ సింగ్, అవేశ్ ఖాన్.. ఇదీ ఆసియా కప్‌లో మన పేస్ త్రయం. ప్రధాన ఫాస్ట్‌బౌలర్ బుమ్రా గాయంతో దూరమయ్యాడు. టీ20 స్పెషలిస్ట్ బౌలర్‌గా మారిన హర్షల్ పటేల్‌దీ అదే పరిస్థితి. షమిని పూర్తిగా టీ20 జట్టు పరిగణనలోకే తీసుకోవడం లేదు. దీంతో ఇప్పుడు భారత్ ఆ ముగ్గురితోనే బరిలో దిగుతోంది. గతంలో ఎప్పుడూ జట్టుకు ఇలాంటి పరిస్థితి ఎదురు కాలేదనే చెప్పాలి. ఈ ఏడాదే అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన ఇద్దరితో పాటు కెరీర్‌లో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్న భువనేశ్వర్ పేస్ భారాన్ని మోయనున్నారు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్, మహమ్మద్ రిజ్వాన్, ఫకర్ జమాన్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. బ్యాటింగ్‌కు అనుకూలించే యూఏఈ పిచ్‌లపై ఈ త్రయాన్ని ఆపడంలో మన పేసర్లు ఏ మేరకు సఫలమవుతారో చూడాలి. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత భువీ మెరుగ్గానే బౌలింగ్ చేస్తున్నాడు. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో సిరీస్‌ల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గానూ నిలిచాడు. అయితే అతను ఎప్పుడెలా రాణిస్తాడన్నది ఊహించడం కష్టంగా మారింది. ఓ మ్యాచ్‌లో గొప్పగా బౌలింగ్ చేస్తే.. మరో మ్యాచ్‌లో ధారాళంగా పరుగులు ఇచ్చేస్తున్నాడు. అతని బౌలింగ్ సూపర్ అనేంతలోపే.. పేలవ ప్రదర్శనతో నిరాశ పరుస్తున్నాడు. ఇదీ కాకుండా మరోవైపు గాయాల బెడద ఉంది. ఒకవేళ అతను గాయపడితే అప్పుడు పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న! భువనేశ్వర్ ఇప్పటి వరకు 72 టీ20ల్లో 73 వికెట్లు తీశాడు.

**మైదానంలో పరీక్ష..:** అర్ష్‌దీప్, అవేశ్ జట్టుకు కొత్త. కుదురుకునేందుకు ఇంకా వాళ్లకు సమయం కావాలి. మైదానంలోనే వాళ్లకు అసలు సవాలు ఎదురు కానుంది. అనుభవం లేని ఈ పేసర్లు తీవ్ర ఒత్తిడితో కూడిన పాక్‌తో మ్యాచ్‌ల్లో ఎలాంటి ప్రదర్శన చేస్తారన్నది కీలకంగా మారింది. వెస్టిండీస్‌తో సిరీస్‌లో ఆకట్టుకున్న అర్ష్‌దీప్ ఇప్పటివరకూ ఆరు మ్యాచ్‌లే ఆడి తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో చివరి ఓవర్లలో మెరుగైన బౌలింగ్‌తో టీమ్ఇండియాకు ఎంపికైన అతని ప్రదర్శన ఆశాజనకంగానే ఉంది. పైగా లెఫ్టార్మ్ పేసర్ కావడం జట్టుకు లాభించే అంశం. ఇక ఐపీఎల్‌లోనే మెరుగైన ప్రదర్శనతో జట్టులో చోటు దక్కించుకున్న అవేశ్ పూర్తి స్థాయిలో అంచనాలను అందుకోలేకపోతున్నాడు. ఓ మ్యాచ్‌లో రాణిస్తే.. మరో మ్యాచ్‌లో విఫలమవుతున్నాడు. పరుగుల కట్టడిలో వెనకబడుతున్నాడు. ఇటీవల జింబాబ్వేతో మూడో వన్డేలో వికెట్లు పడగొట్టినప్పటికీ 48వ ఓవర్లో 16 పరుగులిచ్చి జట్టును కంగారు పెట్టాడు. ఇప్పటి వరకు రెండు వన్డేలు, 13 టీ20లు ఆడిన అతను.. పొట్టి ఫార్మాట్లో 11 వికెట్లు సాధించాడు. కానీ ఎకానమీ 8.67గా ఉండడం ఆందోళన కలిగించే విషయమే. మరోవైపు ఈ ఏడాది ఐపీఎల్‌తో సరికొత్తగా మారిన హార్దిక్ పాండ్య.. మళ్లీ పేస్ ఆల్‌రౌండర్‌గా మెప్పిస్తున్నాడు. ఆరంభ ఓవర్లలో బౌలింగ్ చేయడమే కాకుండా వికెట్లూ పడగొడుతున్నాడు. కానీ అతను ఇదే నిలకడ కొనసాగిస్తాడా? అన్నది పెద్ద ప్రశ్న. 67 టీ20ల్లో 50 వికెట్లు పడగొట్టిన అతను పాక్‌తో కీలక మ్యాచ్‌ల్లో బంతితోనూ రాణించాల్సిన అవసరం ఉంది. ఇక మ్యాచ్‌లు జరిగే యూఏఈలో స్పిన్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లను చాహల్, అశ్విన్, జడేజా ఎంత సమర్థంగా ఉపయోగించుకుంటారన్నది కీలకం.



ప్రపంచ ఛాంపియన్‌షిప్

లక్ష్య సేన్‌పై విజయం

# క్వార్టర్స్‌లో ప్రణయ్

## ముగిసిన సైనా పోరాటం • సాత్విక్, అర్జున్ జోడీల ముందంజ

టోక్యో

**ప్ర**పంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత అగ్రశ్రేణి ఆటగాడు హెచ్.ఎస్.ప్రణయ్ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లాడు. కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్, తోటి ఆటగాడు లక్ష్యసేన్‌పై ప్రణయ్ పైచేయి సాధించాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో ప్రణయ్ 17-21, 21-16, 21-17తో తొమ్మిదో సీడ్ లక్ష్యసేన్‌పై గెలుపొందాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజు- చిరాగ్‌శెట్టి, అర్జున్- ధ్రువ్ జోడీలు క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టాయి. ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్- చిరాగ్ జోడీ 21-12, 21-10తో జెప్ బే- లాసె మొల్లెడె (డెన్మార్క్) జంటపై, అర్జున్- ధ్రువ్ జోడీ 18-21, 21-15, 21-16తో యాంగ్ టెర్రీ- కీన్ హీన్ (సింగపూర్) జంటపై విజయం సాధించాయి. స్టార్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ పోరాటానికి తెరపడింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సైనా 17-21, 21-16, 13-21తో బుసానన్ (థాయ్‌లాండ్) చేతిలో పోరాడి ఓడింది. శుక్రవారం జరిగే క్వార్టర్స్‌లో జున్ పెంగ్ (చైనా)తో ప్రణయ్ తలపడతాడు. గతంలో వీరిద్దరు ఒక్కసారి పోటీపడగా ప్రత్యర్థిదే పైచేయి అయింది. రెండో రౌండ్లో పెంగ్ చేతుల్లోనే శ్రీకాంత్ ఓడాడు. డబుల్స్ క్వార్టర్స్‌లో తకురొ హొకి- యుగొ కొయయాషి (జపాన్)తో సాత్విక్- చిరాగ్, మహ్మద్ ఎహసాన్- హెంద్ర సెతియవన్ (ఇండోనేసియా)తో అర్జున్- ధ్రువ్ అమీతుమీ తేల్చుకోనున్నారు.

**ప్రణయ్ పోరాడి..:** ఒక గంటా 15 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో తొలి గేమ్‌లో ఓడిన ప్రణయ్.. రెండు, మూడు గేమ్‌ల్లో గొప్పగా పుంజుకుని విజయం సాధించాడు. లక్ష్యసేన్‌పై గెలుపోటముల రికార్డును 2-2తో సమం చేశాడు. తొలి గేమ్ ఆసాంతం లక్ష్యసేన్‌దే జోరు. 14-8తో ఆధిక్యం సంపాదించిన లక్ష్య.. 17-10తో గేమ్ దిశగా దూసుకెళ్లాడు. ప్రణయ్ సమీపించేందుకు ప్రయత్నించినా దూకుడుగా ఆడిన లక్ష్య 21-17తో తొలి గేమ్ గెలుచుకున్నాడు. రెండో గేమ్ ఆరంభంలోనూ లక్ష్య దూకుడు కొనసాగించాడు. 8-5తో ఆధిక్యం సంపాదించాడు. అయితే ఒక్కసారిగా గేరు మార్చిన ప్రణయ్ వరుసగా 4 పాయింట్లు నెగ్గి 9-8తో ఆధిక్యంలోకి వెళ్లాడు. లక్ష్య నుంచి ప్రతిఘటన ఎదురైనా 16-15తో ఆధిక్యం కొనసాగించాడు. ఈ సమయంలో వరుసగా 4 పాయింట్లు గెలిచి 20-15తో గేమ్‌కు చేరువయ్యాడు. కొద్దిసేపటికే 21-16తో రెండో గేమ్ నెగ్గి మ్యాచ్‌పై ఆశలు నిలుపుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్ కూడా నువ్వానేనా అన్నట్లు సాగింది. 6-6తో మొదలైన గేమ్‌లో ప్రణయ్ స్వల్ప ఆధిక్యంతో కొనసాగాడు. 14-12 పాయింట్లతో లక్ష్య కూడా పోటీలో నిలిచాడు. అక్కడ్నుంచి ప్రణయ్ జోరు పెంచాడు. వరుసగా 3 పాయింట్లు గెలిచి 17-12తో ముందంజ వేశాడు. అయినా మ్యాచ్‌పై లక్ష్య ఆశలు వదులుకోలేదు. 19-17 పాయింట్ల వరకు ప్రణయ్‌కు సమీపంలోనే ఉన్నాడు. అయితే వరుసగా రెండు పాయింట్లు నెగ్గిన ప్రణయ్.. లక్ష్య ఆశలకు తెరదించాడు. 21-17తో మూడో గేమ్ సొంతం చేసుకున్నాడు.

## ప్రాక్టీస్ ప్రాక్టీస్..



**ఆ**సియాకప్‌లో ఈ నెల 28న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనున్న నేపథ్యంలో భారత క్రికెటర్లు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన ఓ వీడియోలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ.. స్పిన్నర్లు జడేజా, అశ్విన్‌ల బౌలింగ్‌లో ఆడుతూ కనిపించాడు. కోహ్లి కూడా నెట్స్‌లో గట్టిగా సాధన చేశాడు. స్పిన్నర్లను ఎదుర్కొన్నాడు. తాత్కాలిక కోచ్ లక్ష్మణ్ ఆటగాళ్ల ప్రాక్టీస్‌ను పర్యవేక్షించాడు.

## 'లక్ష్య' అథ్లెట్ల జోరు

### జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్



అనిల్

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో 'ఈనాడు' సీఎస్ఆర్ కార్యక్రమమైన 'లక్ష్య' అథ్లెట్లు జోరు కొనసాగించారు. పోటీల చివరి రోజైన గురువారం కూడా పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో మొత్తం 16 స్వర్ణాలు, 17 రజతాలు, 7 కాంస్యాలు కలిపి 40 పతకాలు సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో.. లాంగ్‌జంప్‌లో అనిల్, 600 మీటర్ల పరుగులో బసంత్ బంగారు పతకాలు గెలిచారు. షాట్‌పుట్‌లో వెంకటేశ్ కాంస్యం దక్కించుకున్నాడు. అండర్-16లో ఇప్పటికే బాలుర లాంగ్‌జంప్‌లో ఛాంపియన్‌గా నిలిచిన అభినయ్ నాయక్ తాజాగా 80మీ.హర్డిల్స్ లోనూ పసిడి నెగ్గాడు. 11 సెకన్లలో అతను గమ్యాన్ని చేరుకున్నాడు. అండర్-16 బాలుర హెప్టాథ్లాన్‌లో ప్రణయ్, అంబ్రేష్ వరుసగా రజత, కాంస్య పతకాలు అందుకున్నారు. అండర్-18 అబ్బాయిల జావెలిన్ త్రోలో దొరబాబు స్వర్ణం, 400మీ. హర్డిల్స్‌లో శివ కుమార్ రజతం కైవసం చేసుకున్నారు. అండర్-20 అమ్మాయిల ట్రిపుల్ జంప్‌లో పసిడి గెలిచిన రాణి.. హైజంప్‌లో వెండి పతకం ముద్దాడింది. హ్యామర్ త్రోలో అక్షల్ తృతీయ స్థానాన్ని సొంతం చేసుకుంది. అండర్-20 అబ్బాయిల 3000మీ. పరుగులో ఛాంపియన్‌గా నిలిచిన కృష్ణ.. 5000మీ. పరుగులో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. 110మీ. హర్డిల్స్‌లో భరత్ రాజ్ స్వర్ణం, 3000మీ. పరుగులో ఆదిత్య, 400మీ. హర్డిల్స్‌లో నిరోశ్, హైజంప్‌లో జనార్దన్ రజతాలు ఖాతాలో వేసుకున్నారు. మరోవైపు ఈ ఛాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు చెందిన అథ్లెట్లు 22 స్వర్ణాలు, 18 రజతాలు, 14 కాంస్యాలు కలిపి మొత్తం 54 పతకాలు సాధించారు.

## ఆసియాకప్‌లో హాంకాంగ్

**దిల్లీ:** హాంకాంగ్ జట్టు ఆసియా కప్ ఆడే అవకాశాన్ని దక్కించుకుంది. అర్హత టోర్నీ తుది మ్యాచ్‌లో గురువారం హాంకాంగ్ 8 వికెట్ల తేడాతో యూఏఈపై విజయం సాధించి.. ఆసియా కప్‌లో మిగిలిన బెర్తును దక్కించుకుంది. ఆ జట్టు గ్రూప్ 'ఎ'లో భారత్, పాకిస్థాన్‌లతో తలపడుతుంది. క్వాలిఫయర్స్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన హాంకాంగ్.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఆ జట్టు ఈ నెల 31న భారత్‌ను ఢీకొంటుంది. సెప్టెంబరు 2న పాకిస్థాన్‌తో ఆడుతుంది. బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్ గ్రూప్-బిలో ఉన్నాయి. ఆసియాకప్ ఈ నెల 27న శ్రీలంక, అఫ్గానిస్థాన్ మ్యాచ్‌తో మొదలవుతుంది.

## యువరాణి వచ్చేసింది

### ఆడబిడ్డకు జన్మనిచ్చిన హారిక



**ఈనాడు, హైదరాబాద్:** భారత అగ్రశ్రేణి చెస్ క్రీడాకారిణి ద్రోణవల్లి హారిక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ఆమెనే ప్రకటించింది. "మాకు ఆడపిల్ల పుట్టింది. మా చిన్నారి రాజకుమారికి కుటుంబంలోకి స్వాగతం పలుకుతున్నాం" అని ఆమె ట్వీట్ చేసింది. 2018 ఆగస్టు 19న కార్తీక్‌ను ఆమె వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవల తొమ్మిది నెలల గర్భంతోనూ ఆమె చెస్ ఒలింపియాడ్‌లో పాల్గొన్న విషయం విదితమే. మహిళల విభాగంలో దేశానికి మొట్టమొదటి ఒలింపియాడ్ పతకం అందించడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. హారిక, హంపితో కూడిన మహిళల జట్టు ఈ పోటీల్లో కాంస్యం నెగ్గింది.

## అర్జున్‌కు మరో టైటిల్



**అబుదాబి:** తెలంగాణ యువ గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి మరో అంతర్జాతీయ టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న ఈ 18 ఏళ్ల కుర్రాడు అబుదాబి మాస్టర్స్ చెస్ టోర్నీలో విజేతగా నిలిచాడు. గురువారం చివరిదైన తొమ్మిదో రౌండ్లో డేవిడ్ గుజ్జారో (స్పెయిన్)పై అతను విజయం సాధించాడు. దీంతో మొత్తం 7.5 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నీలో అతను అజేయంగా నిలిచాడు. ఆరు గేమ్‌ల్లో జయకేతనం ఎగరవేసిన అతను.. మరో మూడు గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. సహచర ఆటగాళ్లు రోహిత్ కృష్ణ, దీప్ సేన్‌గుప్తా, రౌనక్ సాధ్వానితో పాటు టాప్ సీడ్ వాంగ్ హావో (చైనా), అలెగ్జాండర్ ఇంజిక్ (సెర్బియా), గుజ్జారోపై అతను గెలిచాడు. తోమషెవ్‌స్కీ (రష్యా), జోర్డెన్ (నెదర్లాండ్స్), రాబ్సన్ (అమెరికా)తో గేమ్‌లు డ్రాగా ముగించాడు. ఈ టోర్నీలో 16 ఏళ్ల ఉజ్బెకిస్థాన్ టీనేజీ గ్రాండ్‌మాస్టర్ సిందరోవ్ (7) రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు.

## రాహుల్, అతియా పెళ్లి అప్పుడే



**దిల్లీ:** టీమ్ఇండియా ఓపెనర్ కేఎల్ రాహుల్‌తో తన కూతురు అతియా శెట్టి వివాహంపై బాలీవుడ్ స్టార్ సునీల్ శెట్టి మరోసారి స్పష్టత ఇచ్చాడు. వారిద్దరికి పెళ్లి చేయనున్నట్లు వెల్లడించాడు. తీరికలేని షెడ్యూల్‌తో బిజీగా ఉన్న రాహుల్‌కు తగిన విశ్రాంతి దొరికినప్పుడు వివాహం ఉంటుందని సునీల్ తెలిపాడు. గత మూడేళ్లుగా రాహుల్, అతియా ప్రేమలో ఉన్నారు. "పిల్లలు నిర్ణయించిన వెంటనే పెళ్లి ఉంటుంది. రాహుల్ షెడ్యూల్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రస్తుతం ఆసియా కప్ ఉంది. అనంతరం ప్రపంచకప్, దక్షిణాఫ్రికా సిరీస్, ఆస్ట్రేలియా పర్యటన ఉన్నాయి. క్రికెట్ షెడ్యూల్ చూస్తే భయపడతారు. ఒకటి, రెండ్రోజుల విరామం మాత్రమే ఉంది. రెండ్రోజుల్లో పెళ్లి అయిపోదు కదా! కాబట్టి సమయం దొరికినప్పుడు వివాహానికి ఏర్పాట్లు చేస్తాం" అని సునీల్ పేర్కొన్నాడు.

## కుంబ్లేతో పంజాబ్ కటీఫ్



**చండీగఢ్:** ఐపీఎల్ ఫ్రాంఛైజీ పంజాబ్ కింగ్స్‌తో అనిల్ కుంబ్లే బంధానికి తెరపడింది. ప్రధాన కోచ్‌గా అతడిని కొనసాగించకూడదని ఆ జట్టు నిర్ణయించింది. ఇప్పటికే కుంబ్లేతో ఆ జట్టు ఒప్పందం ముగిసింది. బాలీవుడ్ తార ప్రీతి జింతా, వ్యాపారవేత్తలు మోహిత్ బర్మన్, నెస్‌వాడియా, కరణ్ పాల్‌తో కూడిన పంజాబ్ కింగ్స్ యాజమాన్య బోర్డు సమావేశంలో కొత్త కోచ్‌ను తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చింది. 2020లో పంజాబ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనిల్.. మూడు సీజన్లకు పని చేశాడు. 2020, 21 సీజన్లలో అయిదో స్థానంలో నిలిచిన పంజాబ్, ఈ ఏడాది ఆరో స్థానం సాధించింది.

## తొలి రోజు ఇంగ్లాండ్‌దే

### దక్షిణాఫ్రికాతో రెండో టెస్టు

**మాంచెస్టర్:** దక్షిణాఫ్రికాతో రెండో టెస్టును ఇంగ్లాండ్ ఘనంగా ఆరంభించింది. గురువారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా.. అండర్సన్ (3/32), స్టువర్ట్ బ్రాడ్ (3/37), స్టోక్స్ (2/17)ల ధాటికి మొదటి ఇన్నింగ్స్‌లో 151 పరుగులకే ఆలౌటైంది. 36 పరుగులు చేసిన రబాడ టాప్ స్కోరర్. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. బెయిర్‌స్టో (38), క్రాలె (17) క్రీజులో ఉన్నారు. ఓ దశలో 43 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన జట్టును వీళ్లు ఆదుకున్నారు.

## అధ్యక్ష పదవికి భుటియా నామినేషన్



**దిల్లీ:** భారత ఫుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ భుటియా అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేశాడు. అతడి పేరును ఆంధ్రా ఫుట్‌బాల్ సంఘం ప్రతిపాదించగా.. రాజస్థాన్ సంఘం మద్దతిచ్చింది. "ఈ పదవికి సరైన వ్యక్తిని అనుకుంటున్నా. దేశం తరపున, క్లబ్‌ల తరపున ఎన్నో మ్యాచ్‌లు ఆడా. పరిపాలనపై అవగాహన ఉంది" అని భుటియా అన్నాడు.

## నీరజ్ సత్తా చాటేనా!



**లుసానె:** ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా మరో కీలక సమరానికి సిద్ధమయ్యాడు. శుక్రవారం డైమండ్ లీగ్ (లుసానె అంచె)లో పోరుకు అతడు సై అంటున్నాడు. ఈ పోటీలో సత్తా చాటి టాప్-3లో నిలిస్తే జ్యూరిచ్‌లో జరిగే డైమండ్ లీగ్ (సెప్టెంబర్ 7-8) ఫైనల్స్ బెర్తును ఖరారు చేసుకుంటాడు. ఈ ఏడాది స్టాక్‌హోమ్ అంచెలో మాత్రమే పాల్గొన్న నీరజ్ రెండో స్థానంలో నిలిచాడు. అతడు 7 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. వాద్లిచ్ (చెక్ రిపబ్లిక్, 20), వెబర్ (జర్మనీ, 19), పీటర్స్ (గ్రెనెడా, 16) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

# ఈనాడు సినిమా

## ఇద్దరి చిత్రాలూ ఏకకాలంలో!


రామ్‌చరణ్

అగ్ర దర్శకుడు శంకర్ ఒక్కసారిగా రెండు చిత్రాలతో బిజీ అయిపోయారు. ఆయన దిల్‌రాజు నిర్మాణంలో రామ్‌చరణ్ కథానాయకుడిగా ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇది దిల్‌రాజుకి 50వ చిత్రం కాగా, రామ్‌చరణ్‌కి 15వ చిత్రం. ఒక పక్క ఆ సినిమా చిత్రీకరణ జరుగుతుండగానే, మరోపక్క కమల్‌హాసన్‌తో 'భారతీయుడు2'ని పునః ప్రారంభించడం చర్చనీయాంశమైంది. ఇక రామ్‌చరణ్ సినిమాని పక్కనపెట్టి, 'భారతీయుడు2'ని పూర్తి చేయడంపైనే ఆయన దృష్టిపెడతారనే ప్రచారం సాగింది. శంకర్ ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. రెండు సినిమాల చిత్రీకరణ ఏకకాలంలో చేయనున్నట్టు ట్విటర్ ద్వారా తెలిపారు. రామ్‌చరణ్ సినిమా చిత్రీకరణ సెప్టెంబర్ తొలి వారం నుంచి హైదరాబాద్, విశాఖలో జరుగుతుందని శంకర్ తెలిపారు.

## కొబ్బరికాయ కొట్టారు


ప్రభాస్

ప్రభాస్ - మారుతి కలయికలో సినిమా అధికారికంగా ఖరారైనట్టే. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి గురువారం కొబ్బరికాయ కొట్టారు. నిర్మాణ సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాల్ని జరిపారు. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో సినిమా గురించి చాలా రోజులుగా పరిశ్రమలో చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. మరోపక్క ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీ కావడంతో ఈ కలయికలో సినిమా ఇప్పట్లో ఉంటుందా? లేదా? అనే సందేహం ఏర్పడింది. ఎట్టకేలకి ఆ సందేహాలకి ఫుల్‌స్టాప్ పడింది. త్వరలోనే ఈ సినిమాని పట్టాలెక్కించే అవకాశాలున్నట్టు తెలిసింది. ఇందులో ప్రభాస్‌కి జోడీగా ముగ్గురు కథానాయికలు నటిస్తారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తారు.

## ఎవరీ విక్రమ్?


నాగార్జున

చావుని చాలా సార్లు చాలా దగ్గరగా చూశానంటాడు విక్రమ్. ప్రాణాపాయస్థితిలో ఓ మహిళకి, ఆమె కూతురికి రక్షణగా నిలిచిన అతనికి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఇంతకీ విక్రమ్ ఎవరు? మాఫియాతో అతని పోరాటం ఎలా సాగింది? తదితర విషయాలు తెలియాలంటే 'ది ఘోస్ట్' చూడాల్సిందే. నాగార్జున కథానాయకుడిగా నటించిన చిత్రమిది. సోనాల్ చౌహాన్ కథానాయిక. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహించారు. నారాయణ్‌దాస్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు, శరత్ మరార్ నిర్మాతలు. దసరా సందర్భంగా అక్టోబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం ప్రముఖ కథానాయకుడు మహేష్‌బాబు ట్రైలర్‌ని విడుదల చేశారు. ట్రైలర్‌లో యాక్షన్ ఘట్టాలు ఆసక్తిని రేకెత్తించేలా ఉన్నాయి. "నాగార్జున ఏజెంట్ విక్రమ్‌గా నటించిన చిత్రమిది. ఇదివరకెప్పుడూ చేయని శక్తిమంతమైన పాత్రని ఇందులో చేశారు. గుల్‌పనాగ్, అనిఖాసురేంద్రన్ కీలక పాత్రల్లో కనిపిస్తారు. బలమైన లోహంతో తయారు చేసిన తమహగనే అనే ఖడ్గం ఈ కథలో కీలకం" అని తెలిపాయి సినీ వర్గాలు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: ముఖేష్, సంగీతం: మార్క్ కె. రాబిన్, భరత్, సౌరభ్.

### మనం ఎందుకు చేయకూడదు?

'ది ఘోస్ట్' ట్రైలర్‌ని విడుదల చేసిన కథానాయకుడు మహేష్ బాబుకి ట్విటర్ ద్వారా కృతజ్ఞతలు చెబుతూ, ఆయనని ఉద్దేశించి నాగార్జున చేసిన వ్యాఖ్య ఆసక్తిని రేకెత్తించింది. "29 ఏళ్ల క్రితం మీ నాన్న, నేను 'వారసుడు' కోసం కలిశాం. మనం ఎందుకు ఆ సర్కిల్‌ని పూర్తి చేయకూడదు?" అంటూ నాగార్జున వ్యాఖ్య చేశారు.

## అమ్మాయి టికెట్ అడిగిందని..!


సంచిత బసు, శ్రీకాంత్

పవన్‌కల్యాణ్ సినిమా విడుదల అనగానే తొలి రోజు తొలి ఆట చూడాలనే కుతూహలం చాలా మందిలోనే ఉంటుంది. ఓ అమ్మాయి తనని ప్రేమిస్తున్న అబ్బాయిని 'ఖుషి' సినిమా టికెట్ అడిగింది. మరి ఆ టికెట్‌కోసం ఆ అబ్బాయి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? ఇంతకీ టికెట్ దొరికిందా? తన ప్రేయసి దగ్గర మార్కులు కొట్టేశాడా? తదితర విషయాలు తెలియాలంటే 'ఫస్ట్ డే ఫస్ట్ షో' చూడాల్సిందే. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బసు ప్రధాన పాత్రలు పోషించారు. 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ అందించిన కథతో... వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహించారు. శ్రీజ ఏడిద నిర్మాత. ఏడిద శ్రీరామ్ సమర్పకులు. త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ సినిమా ట్రైలర్‌ని ఇటీవలే కథానాయకుడు నాని విడుదల చేశారు. "తొలి రోజు తొలి ఆట టికెట్ చుట్టూ సాగే హంగామా ఇది. నాయకానాయికలతోపాటు, వెన్నెల కిషోర్, తనికెళ్ల భరణి తదితరుల హంగామా సినిమాకి ప్రధానబలం. దర్శకుడు వంశీధర్ కీలకపాత్ర పోషించారు. త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: రధన్, ఛాయాగ్రహణం: ప్రశాంత్ అంకిరెడ్డి.

## 'అలా నిన్ను చేరి' ప్రారంభం


దినేశ్ తేజ్, పాయల్ రాధాకృష్ణ

విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న చిత్రం 'అలా నిన్ను చేరి'. ఈ సినిమాతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. హుషారు సినిమాతో నటుడిగా పేరు తెచ్చుకున్న దినేశ్ తేజ్ హీరోగా, హెబా పటేల్, పాయల్ రాధాకృష్ణ, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్ర ప్రారంభోత్సవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఘనంగా జరిగింది. హీరో, హీరోయిన్స్ మీద చిత్రీకరించిన ముహూర్తం సన్నివేశానికి మండడి కిషోర్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు క్లాప్ కొట్టారు. రొమాంటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రం రెగ్యులర్ చిత్రీకరణ సెప్టెంబర్ 5నుంచి ప్రారంభమవుతుంది. పాటలు: చంద్రబోస్, సంగీతం: సుభాష్ ఆనందన్, కెమెరా: పి.జి.విందా, ఆర్ట్ డైరెక్టర్: విఠల్.

## 'చుప్' విడుదల ఎప్పుడంటే?


దుల్కర్

మలయాళ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ 'సీతారామం' విజయంతో ఇటు తెలుగులోనూ మంచి పేరు సంపాదించాడు. భాషలతో సంబంధం లేకుండా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో మంచి అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్తున్నాడు ఈ కుర్ర కథానాయకుడు. తాజాగా అతను హిందీలో నటించిన 'చుప్' సినిమా విడుదల తేదీని ప్రకటించింది చిత్ర బృందం. ఇందులో సన్నిడియోల్ మరో ప్రధాన పాత్రలో కనిపించనున్నాడు. దర్శకుడు ఆర్ బాల్కీ తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 23న ప్రేక్షకుల ముందుకు తెస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం చిన్న వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. ఇందులో పూజా భట్ కీలకపాత్రలో మెరవనుంది.

## పాన్ ఇండియా స్థాయిలో... 'హూ'


రమేష్ వర్మ

రమేష్ వర్మ దర్శకత్వంలో 'హూ' చిత్రం తెరకెక్కనుంది. తెలుగుతో పాటు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు చిత్రబృందం గురువారం ప్రకటించింది. బాలీవుడ్‌లో ఇటీవల పలు చిత్రాల్ని నిర్మించిన పూజ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ సినిమాని రూపొందిస్తోంది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు ఛాయాగ్రాహకుడు. త్వరలోనే నటీనటులు, ఇతర వివరాలను ప్రకటించనున్నారు.

## 'కొత్త కొత్తగా' ప్రేమలో...


వీర్తి వఘాని, అజయ్

అజయ్, వీర్తి వఘాని జంటగా... హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కొత్త కొత్తగా'. ఆనంద్, తులసి, కాశీ విశ్వనాథ్, కల్యాణి నటరాజన్ ప్రధాన పాత్రధారులు. మురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మాత. బి.జి.గోవిందరాజు సమర్పకులు. ఈ చిత్రం సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకొస్తోంది. గురువారం ట్రైలర్‌ని విడుదల చేశారు. "కొత్తతరం ప్రేమకథతో తెరకెక్కిన చిత్రమిది. కుటుంబ అనుబంధాలు, డ్రామాకి పెద్దపీట వేశాం. ప్రేమలో పడిన ఓ కొత్త జంట ఎలాంటి ఇరకాటాల్ని ఎదుర్కొందనేది ఆసక్తికరం. ట్రైలర్‌కి మంచి స్పందన లభిస్తోంది. కథ, నటులతోపాటు... శేఖర్ చంద్ర సంగీతం, సిద్‌శ్రీరామ్ పాడిన పాట, వెంకట్ కెమెరా పనితనం చిత్రానికి ప్రధానబలం" అన్నారు దర్శకనిర్మాతలు. కాశీ విశ్వనాథ్, తులసి, కల్యాణి నటరాజన్, పవన్ తేజ్, ఈరోజుల్లో సాయి తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## సరికొత్త అవతారం


జాన్ అబ్రహం

భారతదేశంలో భారీ చిత్రాలను నిర్మించే సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్. ఈ బ్యానర్‌లో రూపొందుతున్న భారీ చిత్రమే పఠాన్. బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ హీరోగా సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా 5నెలల తర్వాత విడుదల కానుంది. ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తున్న జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దీనికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన షారుక్ లుక్, దీపికా పదుకొనె గ్లింప్స్ అంతర్జాలంలో సంచలనం సృష్టించాయి. తాజాగా ప్రతినాయకుడు జాన్ అబ్రహం పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మాట్లాడుతూ "మా 'పఠాన్' సినిమా ప్రకటించినప్పటి నుంచి విడుదల తేదీ ప్రకటన వరకు బయటకు వచ్చిన ప్రతి విషయం ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచుతున్నాయి. చిత్రం ఇంకా ఆశ్చర్యపరుస్తుంది. విలన్ పాత్రను గొప్పగా ఆవిష్కరించినప్పుడు హీరో, విలన్ మధ్య పోరు రసవత్తరంగా ఉంటుంది'' అని తెలిపారు.

## ఏం జరిగింది?


హర్షవర్ధన్ రాణె

హర్షవర్ధన్ రాణె, సోనియా రథీలు నాయకానాయికలుగా తెరకెక్కుతున్న చిత్రం 'తారా వర్సెస్ బిలాల్'. సమీర్ ఇక్బాల్ దర్శకుడు. భూషణ్‌కుమార్, క్రిషణ్ కుమార్‌లతో నటుడు జాన్ అబ్రహం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్టోబరు 14న విడుదలవుతుందీ చిత్రం. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా హీరోహీరోయిన్లకు సంబంధించిన ఫస్ట్‌లుక్, పోస్టర్లని సినీవర్గాలు విడుదల చేశాయి. లండన్ నగర నేపథ్యంలో సాగుతుంది. భిన్న ధ్రువాల్లా ఉండే నాయికానాయకులు ఎలా కలిశారు? వారి మధ్య ఏం జరిగిందన్నది కథాంశం.

## అలా ఆకర్షిస్తోంది...!


మాళవిక

కథానాయిక మాళవిక మోహనన్ తెలుగులో నేరుగా ఒక్క సినిమా చేయలేదు. అయినా ఆమె పేరు తరచూ చర్చకొస్తుంటుంది. ఏదో ఒక సినిమా విషయంలో ఆమె పేరు వినిపిస్తుంటుంది. విజయ్ కథానాయకుడిగా నటించిన 'మాస్టర్'తో తెలుగు ప్రేక్షకులకి పరిచయమైన ఆమె పేరు తాజాగా 'రాక్షసుడు2' సినిమా విషయంలో వినిపిస్తోంది. తెలుగులో విజయవంతమైన 'రాక్షసుడు'కి కొనసాగింపుగా మరో చిత్రాన్ని రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో మాళవిక కథానాయికగా ఎంపిక చేసే ప్రయత్నంలో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రభాస్ - మారుతి కలయికలో రూపొందుతున్న సినిమాలోనూ ఆమె ఓ కథానాయికగా ఎంపికైనట్టు పరిశ్రమ వర్గాలు చెప్పుకొంటున్నాయి. ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఫొటోషూట్‌లతో అలరిస్తుంటుంది మాళవిక.

## స్వరాల 'గీత'


హెబా పటేల్

హెబా పటేల్ ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రం 'గీత'. మ్యూట్ విట్నెస్... అన్నది ఉపశీర్షిక. సునీల్ ముఖ్యభూమిక పోషించారు. వి.వి.వినాయక్ శిష్యుడు విశ్వ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆర్.రాచయ్య నిర్మాత. నిర్మాణానంతర కార్యక్రమాల్ని పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో పాటల విడుదల వేడుకని నిర్వహించారు. ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ స్వరాలు సమకూర్చగా, సాగర్ సాహిత్యం అందించారు. కథానాయిక హెబాపటేల్ మాట్లాడుతూ "ఒక మంచి కాన్సెప్ట్‌ని ఆధారంగా చేసుకుని రూపొందించిన చిత్రమిది. సుభాస్ ఆనంద్ సంగీతం చిత్రానికి ప్రధానబలం. దర్శకుడిగా విశ్వకి, నిర్మాతగా రాచయ్యలకి మంచి భవిష్యత్తు ఉంది" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "మా గురువు వి.వి.వినాయక్ వల్లే ఈ సినిమా చేసే అవకాశం వచ్చింది. కథాబలం ఉన్న చిత్రమిది" అన్నారు. గురువుకు తగ్గ శిష్యుడు అనిపించుకునేలా విశ్వ ఈ చిత్రాన్ని చాలా బాగా తెరకెక్కించార'న్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ, సినీ ప్రముఖులు పి.రామసుబ్బారెడ్డి, పి.గిరిధర్‌రెడ్డి, మల్లిడి సత్యనారాయణరెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సతీష్‌కుమార్, డైమండ్ రత్నబాబు, విజయ్, ఛాయాగ్రాహకుడు క్రాంతికుమార్, సంగీత దర్శకుడు సుభాస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలీవుడ్ దర్శకుడు కన్నుమూత


సావన్ కుమార్ టక్

బాలీవుడ్ దర్శకుడు సావన్ కుమార్ టక్(86) మృతిచెందారు. ముంబయిలోని ఓ ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. బుధవారం ఆయనకు ఛాతిలో నొప్పి రావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 4.15గంటలకు ఆయన చనిపోయారు. సల్మాన్ ఖాన్‌తో 'సనమ్ బేవఫా', 'చాంద్ కా తుక్డా', 'సావన్... ది లవ్ సీజన్' వంటి చిత్రాలు తీసి మెప్పించారు. 1972లో 'గోమ్తీ కి కినారే' చిత్రంతో ఆయన తొలిసారి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. సావన్ కుమార్ టక్ మంచి పాటల రచయిత కూడా. 'జానేమన్... జానేమన్', 'కహోనా ప్యార్ హై...' వంటి పాటలు ఆయన కలం నుంచి జాలువారినవే.

# హాయ్! బుజ్జీ!!

# పందెంలో ఓడిన సింహం!



కథ

ఒక అడవిలో సమీరం అనే ఎలుగుబంటి ఉండేది. దానికి పందెం కాయడమంటే మహా ఇష్టం. సమీరం తెలివితేటల గురించి విన్న మృగరాజు తనతో పందెం కాయడానికి రమ్మని ఎలుగుబంటికి ఆహ్వానం పంపింది. వెంటనే.. సింహం వద్దకు వచ్చింది ఎలుగుబంటి. 'నీ గురించి చాలా విన్నాను. నాతో ఏవైనా మూడు పందేలు కాసి గెలువు చూద్దాం. నీవు అడిగింది ఇస్తాను' అంది సింహం. సరేనంది ఎలుగుబంటి.

'మహారాజా! నన్ను చూసి భయపడి పెద్దపులి పారిపోతుంది' అని మొదటి పందెం కాసిందది. 'అది జరగని పని' అంది సింహం. 'నా వెంట రండి' అని ముందుకు నడిచింది ఎలుగుబంటి. దాన్ని అనుసరించింది సింహం. కొంతదూరం వెళ్లాక తన నివాసం బయట నక్కతో కబుర్లు చెబుతూ కనిపించింది పెద్దపులి. అటువైపుగా వేగంగా నడిచింది ఎలుగుబంటి. సింహం చెట్టు చాటున నిలబడి చూడసాగింది. అడుగుల శబ్దానికి నక్క, పులి తలతిప్పి చూడటంతో ఎలుగుబంటి కనిపించింది. దాన్ని చూడగానే పులి పరుగెత్తింది. నక్క కూడా పులితో పాటే వెళ్లిపోయింది. అది చూసి 'ఎలుగుకు భయపడి పులి పరుగెత్తడమేంటి?' అంటూ ఆశ్చర్యపోయింది సింహం.

'నాకంతా అయోమయంగా ఉంది. రెండో పందెం ఏంటో చెప్పు?' అని ఎలుగుబంటిని అడిగింది సింహం. 'మహారాజా.. రేపు నా పుట్టినరోజు ఉంది. అందరినీ ఆహ్వానిస్తున్నాను. మీరు తప్పకుండా రావాలి. నా పుట్టినరోజు వేడుకలో గజరాజు చిందులేస్తుంది. ఇది రెండో పందెం' అంది ఎలుగు. 'గజరాజు ఏంటి.. ఎలుగుబంటి జన్మదిన వేడుకల్లో నాట్యం చేయడమేంటి.. అదంతా జరగని పని' అని మనసులో అనుకుంటూ బయటకు మాత్రం సరేనంది సింహం. 'మహారాజా.. నా పుట్టినరోజు వేడుకలకు చేపల రాజును, రాణిని ఆహ్వానించాను. వారు తప్పకుండా వస్తారు. ఇది నా మూడో పందెం' అంది ఎలుగుబంటి.

'చెరువులో ఉండే చేపలు జన్మదిన వేడుకలకు ఎలా వస్తాయి? అది కూడా జరగని పని' అనుకుంటూ అలాగేనన్నట్లు తలూపింది సింహం. 'మహారాజా.. మీరు మూడు పందేలు గెలవమన్నారు. నేను అదనంగా నాలుగోది కూడా కాస్తున్నాను. నా పుట్టినరోజు వేడుకలకు వచ్చిన జంతువులన్నీ నా కాళ్లు పట్టుకుని నమస్కరిస్తాయి. చూడండి' అంది ఎలుగుబంటి. సింహానికి మతిపోయినంత పనైంది. 'సరే చూద్దాం' అందది. తరవాతి రోజు ఎలుగుబంటి జన్మదిన వేడుకలకు వెళ్లింది మృగరాజు. జంతువులన్నీ కానుకలతో వచ్చాయి. 'గజరాజా.. నా పుట్టినరోజు సందర్భంగా నిన్ను ఒక కోరిక కోరుతున్నాను. నెమలితో కలిసి నాట్యం చేస్తూ.. అందరినీ ఆనందపరచాలి' అంది ఎలుగు. ఏనుగు మారుమాట్లాడలేదు. తల, తొండం ఊపుతూ, కాళ్లను లయబద్ధంగా కదిలిస్తూ నాట్యం చేయసాగింది. అది చూసిన సింహం ఆశ్చర్యంతో తలగోక్కుంది.

ఇంతలో ఒక కోతి పల్లె నుంచి తెచ్చుకున్న డబ్బాలో నీళ్లు నింపి, అందులో చేపలను తీసుకొచ్చి వచ్చింది. 'మిత్రమా! నీ పుట్టినరోజు వేడుకలకు వస్తామంటున్న చేపల రాజును, రాణిని కూడా తీసుకొచ్చాను' అని ఎలుగుతో అంది కోతి. పుట్టినరోజు వేడుకలకు వచ్చిన చేపలను చూసి సింహానికి మతిపోయినంత పనైంది. 'శెభాష్.. మూడు పందాలు గెలిచావు. పుట్టినరోజు కానుకగా ఏం కావాలో కోరుకో' అని అడిగింది సింహం. 'మహారాజా.. నన్ను ఒకరోజు ఈ అడవికి రాజుగా ప్రకటించండి' కోరింది ఎలుగుబంటి. 'అదెంత పని' అంటూ.. 'ఈ క్షణం నుంచి రేపు ఇదే సమయం వరకూ ఎలుగుబంటే ఈ అడవికి రాజుగా ఉంటుంది' అని ప్రకటించింది సింహం.

వెంటనే జంతువులన్నీ పూలు చల్లి.. ఒక్కొక్కటిగా ఎలుగుబంటి పాదాలకు నమస్కరించసాగాయి. 'మహారాజా.. నాలుగో పందెం కూడా గెలిచాను' అంది ఎలుగు మెల్లిగా. సింహం విందు ఆరగించి.. జూలు గోక్కుంటూ గుహకు వెళ్లిపోయింది. 'ఈ అడవిలోని నాలుగు ఎలుగుబంట్లలో ఒకదానికి భయంకరమైన అంటురోగం వచ్చిందని విన్నాను. అందుకే ఏ ఎలుగు కనిపించినా దూరంగా పరుగెడుతున్నానని పెద్దపులికి చెప్పి.. నన్ను చూడగానే పారిపోయేలా చేశావు. ధన్యవాదాలు మిత్రమా..' అని నక్కతో అంది ఎలుగుబంటి.

'గజరాజా.. ప్రతిరోజూ నీకు నేను తేనె తెచ్చి ఇస్తున్నందుకు ప్రతిగా.. మాట తప్పకుండా నా పుట్టినరోజు వేడుకల్లో నాట్యం చేసి అలరించావు. ధన్యవాదాలు' అని ఏనుగుతో అంది ఎలుగు. చేపల రాజును, రాణిని తీసుకొచ్చిన కోతికీ కృతజ్ఞతలు తెలిసింది ఎలుగు. 'ఏదో ఒకరోజు నేను ఈ అడవికి రాజునవుతానని మీ అందరితో పందెం కాశాను. మీరు అది జరగని పని అన్నారు. అదే జరిగితే కాళ్లు పట్టుకుని నమస్కరిస్తామన్న మీరు, మీమాట నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషం' అని జంతువులతో అంది ఎలుగు. అవి కూడా అవునన్నట్లు తలూపాయి. గుహకి వెళ్లాక.. 'అసలు పందెం కట్టడమే చెడ్డ అలవాటు' అనుకుంటూ నిద్రలోకి జారుకుంది సింహం.

– డి.కె.చదువులబాబు

## అది ఏది?

మొదటి బొమ్మను పోలి ఉన్నదేది?




## నవ్వుల్.. నవ్వుల్..!

### మీరే చెప్పారుగా...

**తాతయ్య:** బిట్టూ... మందులేసుకో అంటే.. వేసుకోకుండా నవ్వుతున్నావెందుకు?

**బిట్టు:** 'నవ్వును మించిన ఔషధం లేదు' అని మీరే అన్నారు కదా తాతయ్యా! మళ్లీ మందులేసుకోవడం ఎందుకు?

**తాతయ్య:** ఆ(!!

### పదికి పది!

**నాన్న:** టింకూ... నువ్వు పది పాసైతే ఒక సైకిల్ కొనిస్తా.

**టింకు:** థాంక్యూ నాన్నా.. మరి ఒకవేళ ఫెయిలైతే?

**నాన్న:** పది సైకిళ్లు కొనిస్తా.



**టింకు:** పది సైకిళ్లు ఎందుకు నాన్నా?

**నాన్న:** నీతో సైకిల్ షాప్ పెట్టించాలి కదా మరి!

### అంతేగా... అంతేగా...!

**టింకు:** అంకుల్ అంకుల్.. మన ఇద్దరం పరుగు పందెం పెట్టుకుందామా?

**రన్నర్:** ఓకే టింకూ.. ఎక్కడిదాకా?

**టింకు:** మా ఇంటి వరకు...

**రన్నర్:** నాకు మీ ఇల్లు తెలియదే...

**టింకు:** ఏం ఫర్లేదు అంకుల్.. నా వెనకే పరుగెత్తుకుంటూ రండి.. సరేనా!

**రన్నర్:** ఆ(!!

email: hai@eenadu.in

## అక్షరాల చెట్టు




ఇక్కడ ఓ చెట్టుంది. దానికి కొన్ని అక్షరాలున్నాయి. వాటిని సరైన క్రమంలో రాస్తే అర్థవంతమైన పదం వస్తుంది. ఓసారి ప్రయత్నించండి.

## అవునా.. కాదా?

ఇక్కడ కొన్ని వాక్యాలు ఉన్నాయి. వాటిలో ఏది అవునో, ఏది కాదో చెప్పండి చూద్దాం.



1. బాతుల గుంపును 'గాగిల్' అంటారు.
2. పాములకు కాళ్లు ఉంటాయి.
3. ఇటీవల కామన్వెల్త్ క్రీడాపోటీల్లో తెలుగు తేజం పీవీ సింధుకు వెండి పతకం వచ్చింది.
4. ఆవుల స్వేదగ్రంథులు వాటి ముక్కు పైన ఉంటాయి.
5. మనిషి చనిపోతున్నప్పుడు ముందుగా చూపునూ, చివరిగా వినికిడి శక్తిని కోల్పోతారు.
6. మన శరీరంలో చర్మం అత్యంత పలుచగా ఉండే చోటు నుదురు.

## నేనెవర్ని?

1. మూడు అక్షరాల పదాన్ని నేను. 'ఆట'లో ఉంటాను కానీ 'పాట'లో లేను. 'అల'లో ఉంటాను కానీ 'అర'లో లేను. 'యంత్రం'లో ఉంటాను కానీ 'మంత్రం'లో లేను. ఇంతకీ నేను ఎవరిని?

2. నేను రెండు అక్షరాల పదాన్ని. 'పార'లో ఉంటాను కానీ 'మర'లో లేను. 'గాలం'లో ఉంటాను కానీ 'గాయం'లో లేను. ఇంతకీ నేనెవరినో చెప్పగలరా?

## పద వలయం!

ఈ ఆధారాల సాయంతో వృత్తంలోని ఖాళీలను నింపండి. అన్నీ 'సం' అక్షరంతోనే ముగుస్తాయి.




1. తెలుగు వ్యాకరణం 2. బెల్లంతో చేసే వంటకం 3. రాజు ప్రదర్శించేది 4. అలసట లాంటిది 5. ఓ శ్వాస సంబంధిత అనారోగ్యం 6. మూఢత్వం మరోలా.. 7. తెగువ, ధైర్యంలాంటిది 8. ఇల్లు, గృహం

# చిట్టి జెట్.. వేగంలో గ్రేట్!

**హాయ్ ఫ్రెండ్స్.. ఏంటి అలా చూస్తున్నారు. విమానం ఏంటి.. ఇంత బుజ్జిబుజ్జిగా ఉందనా? నేను ప్రపంచంలోకెల్లా అతిచిన్న జెట్‌ను మరి. నా గురించి విశేషాలు తెలుసుకోవాలని ఉంది కదూ...! కానీ ముందు మీరు మా తాతగారి గురించి తెలుసుకోవాలి. తర్వాతే నా గురించి మీకు తెలుస్తుంది. అయితే ఇంకెందుకాలస్యం... ఈ కథనం చదివేయండి.**



అమెరికాకు చెందిన జిమ్ బేడ్ అనే వ్యక్తి మాతాత గారిని 1970లో తయారు చేశాడు. మా తాతకు బీడీ-5 అనే పేరు పెట్టాడు. మా తాత మొదటి సారి సెప్టెంబర్ 12, 1971లో గాల్లో ఎగిరారు. కొన్ని సంవత్సరాల వరకు ప్రపంచంలోనే అతి చిన్న జెట్ రికార్డు మా తాతగారైన బీడీ-5 పేరిటే ఉండేది. ఇక నా విషయానికొస్తే... బీడీ-5 కిట్‌తోనే జాన్ జిమెన్జ్ అనే వ్యక్తి నన్ను తయారు చేశాడు. నాకు బీడీ-5జే అనే పేరు పెట్టాడు.



### బరువు తక్కువే!

ఇంతకీ మీకు నా బరువెంతో చెప్పనే లేదు కదూ! కేవలం 162.7 కిలోలు మాత్రమే. అంటే ఓ మోస్తరు బైక్ బరువుకన్నా తక్కువే అన్నమాట. పొడవు సుమారు 12 అడుగులు. రెక్కల వెడల్పేమో సుమారు 17 అడుగులు.

నిజానికి బీడీ సిరీస్‌లో చాలా విమానాలే ఉన్నాయి. అవన్నీ బుజ్జి బుజ్జివే. కానీ అందులో నేనే అతి చిన్నదాన్ని. అందుకే నా పేరు ప్రపంచంలోనే అతిచిన్న జెట్‌గా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది. అంటే నేను మా తాతగారి రికార్డునే బ్రేక్ చేశానన్నమాట. మీకు మరో విషయం తెలుసా... నేను రెండు జేమ్స్‌బాండ్ సినిమాల్లోనూ కనిపిస్తాను.

### పిట్ట కొంచెం...



'పిట్ట కొంచెం.. కూత ఘనం...' అన్నట్లు నేను చాలా వేగంగా దూసుకుపోగలను. గంటకు 483 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలను. వేగంలో నాకు సాటి లేదు కానీ.. నాలో కేవలం ఒక్కరు మాత్రమే ప్రయాణించగలరు. నేస్తాలూ.. మొత్తానికి ఇవీ నా విశేషాలు.. ఇక ఉంటా మరి.. మీరూ చకచకా తయారై స్కూలుకు వెళ్లండి సరేనా.. బై.. బై..!

## చిత్రాల్లో ఏముందో?

ఈ బొమ్మల పేర్లను తెలుగులో రాయండి. రంగు గడుల్లోని అక్షరాలను సరిచేసి రాస్తే.. అర్థవంతమైన పదం వస్తుంది. అదేంటో కనిపెట్టండి మరి.




## జవాబులు

పద వలయం! : 1.సమాసం 2.పాయసం 3.రాజసం 4.నీరసం 5.ఉబ్బసం 6.చాందసం 7.సాహసం 8.నివాసం

చిత్రాల్లో ఏముందో? : 1.గుడిసె 2.అరటి గెల 3.కరి 4.పెసలు (దాగి ఉన్న పదం : అరిసెలు)

అది ఏది? : 3

నేనెవర్ని? : 1.ఆలయం 2.పొలం

అవునా.. కాదా? : 1.అవును 2.కాదు (ఉండవు) 3.కాదు (బంగారు పతకం) 4.అవును 5.అవును 6.కాదు (కనురెప్పలు)

అక్షరాల చెట్టు: CONGRATULATIONS

## నేను గీసిన చిత్రం




- టి.భవిక, నాలుగో తరగతి, అమీర్‌పేట్, హైదరాబాద్




- వి.హర్షిత శ్రీ, ఏడో తరగతి, ఉండవల్లి




- ఎస్కే.జువారియా, ఆరో తరగతి, కుంచనపల్లి




- ఎమ్.అనూహ్య, తొమ్మిదో తరగతి, వడ్డేశ్వరం, గుంటూరు జిల్లా

(c) eenadu

ఈనాడు ప్రతిభ

## ఆర్య/ వేద నాగరికత

1. ఉపనిషత్తు అంటే ఏమిటి?
   1) దూరంగా కూర్చోవడం
   2) దగ్గరగా కూర్చోవడం
   3) మధ్యలో కూర్చోవడం
   4) పైవన్నీ
2. బృహదారణ్యక ఉపనిషత్తు, చాంద్యోగ్య ఉపనిషత్తులను ఏ రూపంలో రాశారు?
   1) పద్యరూపం 2) గద్యరూపం
   3) ఉపమాలంకారం 4) ఉత్ప్రేక్షాలంకారం
3. మొత్తం ఉపనిషత్తులు ఎన్ని?
   1) 104 2) 108 3) 208 4) 106
4. మొత్తం పురాణాలు ఎన్ని?
   1) 18 2) 16 3) 14 4) 20
5. కిందివాటిలో భారతీయ ఇతిహాసాలను గుర్తించండి.
   1) భగవద్గీత 2) ఉపనిషత్తులు
   3) రామాయణం, మహాభారతం
   4) పురాణాలు, భగవద్గీత
6. మహాభారతానికి మరో పేరు?
   1) జయసంహిత 2) పురసంహిత
   3) విష్ణుసంహిత 4) విజయసంహిత
7. రామాయణాన్ని రచించింది ఎవరు?
   1) ఉదాతి 2) ప్రజాపతి
   3) వ్యాసుడు 4) వాల్మీకి
8. నాలుగు ఆశ్రమ ధర్మాలను ఏ ఉపనిషత్తులో వివరించారు?
   1) శతపథ బ్రాహ్మణం
   2) మైత్రేయి ఉపనిషత్తు
   3) జబల ఉపనిషత్తు
   4) ఐతరేయ బ్రాహ్మణం
9. విశ్వం పుట్టుక గురించి రుగ్వేదంలో ఎన్నో మండలంలో ప్రస్తావించారు?
   1) 7వ మండలం 2) 9వ మండలం
   3) 5వ మండలం 4) 10వ మండలం



రచయిత
డాక్టర్ వి. రాజ్‌మహ్మద్
అసిస్టెంట్ ప్రొఫెసర్

### ముఖ్యాంశాలు..

- సభ, సమితి, విదాత అనేవి తొలి వేదకాలం నాటి సభలు. వీటిలో స్త్రీలకు ప్రవేశం ఉండేది. స్త్రీలు విదాత, సభలో జరిగే చర్చల్లో పాల్గొనేవారు.
- నాలుగు వేదాల్లో బ్రాహ్మణికాలు, ఉపనిషత్తులు, అరణ్యకాలు ఉంటాయి.
- తొలివేదకాలం నాటి ఆర్యుల ముఖ్య వృత్తి పశుపోషణ.
- రుగ్వేద కాలంలో పశువులు/ గోవులను మారకంగా ఉపయోగించారు.
- 'శ్యామ ఆయుస్సు' అంటే ఇనుము అని; పాణీలు అంటే గోవులను దొంగిలించేవారు అని అర్థం.
- తొలివేద కాలంలో పితృస్వామిక వ్యవస్థ ఉండేది. ధనవంతులు, రాజుల్లో బహుభార్యత్వం ఉండేది. స్త్రీలు స్వేచ్ఛగా ఉండేవారు. ఘోష, లోపాముద్ర, అపల, విశ్వవర అనే స్త్రీలు రుగ్వేదంలో కొన్ని రుక్కులు రచించారు.
- యక్ష్మ అంటే క్షయవ్యాధి.
- తొలివేద కాలంలో యముడిని గ్రీకు దేవత 'అపోలో'తో పోల్చారు.



మాక్స్ ముల్లర్

# మహాభారతానికి మరో పేరు?

10. ఆర్యులకు, దాస్యులకు మధ్య ఉన్న భేదాలను ఏ వేదంలో ప్రస్తావించారు?
    1) రుగ్వేదం 2) సామవేదం
    3) యజుర్వేదం 4) అధర్వణవేదం
11. కింది ఏ గ్రంథంలో భారతదేశాన్ని అయిదు భాగాలుగా విభజించారు?
    1) ఐతరేయ బ్రాహ్మణం
    2) అధర్వణ వేదం 3) ముండక ఉపనిషత్తు
    4) పైవన్నీ
12. కింది ఏ గ్రంథంలో భర్తలో భార్య సగమై ఉండి, అతడ్ని సంపూర్ణుడ్ని చేస్తుంది అని ఉంది?
    1) పురాణాలు 2) ఉపనిషత్తులు
    3) శతపథ బ్రాహ్మణం 4) రుగ్వేదం
13. 'బ్రాహ్మణులపై క్షత్రియులు ఆధిపత్యం వహించారు' అని ఏ గ్రంథంలో ఉంది?
    1) శతపథ బ్రాహ్మణం
    2) మైత్రేయి ఉపనిషత్తు
    3) రుగ్వేదం 4) ఐతరేయ బ్రాహ్మణం
14. గాయత్రీ మంత్రం ఏ వేదంలో ఉంది?
    1) సామవేదం 2) యజుర్వేదం
    3) అధర్వణ వేదం 4) రుగ్వేదం
15. నాలుగు వర్ణాలు కలిగిన సమాజం ఏ వేదంలో ఉంది?
    1) అధర్వణ వేదం 2) రుగ్వేదం
    3) సామవేదం 4) గాంధర్వ వేదం
16. కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| i) ఇంద్రుడు | a) ఖగోళాధిపతి |
| ii) వరుణుడు | b) యుద్ధ దేవుడు |
| iii) పృథ్వి | c) దేవతలకు మాత |
| iv) అదితి | d) భూదేవత |

    1) i-b, ii-a, iii-d, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-b, ii-d, iii-a, iv-c
17. కిందివాటిలో సరికానిది?
    1) రుగ్వేదం శ్లోకాల సంకలనం
    2) వేదాలన్నింటిలో ప్రాచీనమైంది రుగ్వేదం
    3) సామవేదంలో మంత్రతంత్రాలు ఉన్నాయి
    4) సుర, సోమ అనేవి మత్తు పానీయాలు
18. వేదకాలంలో ఇంద్రుడి తర్వాతి స్థానం పొందిన దేవత?

### ఏపీపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

#### భారతదేశ చరిత్ర

    1) అగ్ని 2) వాయువు
    3) అదితి 4) బృహస్పతి
19. కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| i) వాత | a) నీటి దేవుడు |
| ii) త్రిత | b) వాయు దేవుడు |
| iii) మారుత్ | c) సృష్టిమూల పురుషుడు |
| iv) ప్రజాపతి | d) తుపాను, పిడుగుల దేవత |

    1) i-b, ii-a, iii-d, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-b, ii-d, iii-a, iv-c
20. రాజు సింహాసనాన్ని అధిష్ఠించే ముందు జరిపే యాగం ఏమిటి?
    1) అభిషేక యాగం
    2) వాజపేయ యాగం 3) రత్నహవింశి
    4) రాజసూయ యాగం
21. గోప అంటే?
    1) రాజు 2) మంత్రి
    3) పురోహిత 4) కుటుంబ పెద్ద
22. కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| i) శిక్ష | a) గ్రామర్ |
| ii) వ్యాకరణ | b) ఉచ్చరణ శాస్త్రం |
| iii) నిరుక్తా | c) పవిత్ర ప్రదేశాలు, గృహస్థ విధులు, సామాజిక బాధ్యతలు |
| iv) కల్ప | d) పదాల ఉత్పత్తి (ఎటమాలజీ) |

    1) i-b, ii-a, iii-d, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-b, ii-d, iii-a, iv-c
23. కిందివాటిలో సరైనవి ఏవి?
    ఎ) సమితి అంటే సాధారణ అసెంబ్లీ
    బి) జన అనేది తెగకు సంబంధించిన పదం
    సి) ద్విజులు అంటే బ్రాహ్మణులు
    డి) గణ అంటే తెగ అసెంబ్లీ
    1) ఎ, సి, డి 2) ఎ, బి, సి
    3) ఎ, బి, డి 4) పైవన్నీ
24. కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| i) సుత | a) పన్ను వసూలు చేసే అధికారి |
| ii) భాగదీఘ | b) గడ్డిమైదానాలకు అధిపతి |
| iii) సంగ్రహిత | c) రథసారథి |
| iv) వజ్రపతి | d) కోశాధికారి |

    1) i-b, ii-a, iii-d, iv-c
    2) i-c, ii-a, iii-d, iv-b
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-b, ii-d, iii-a, iv-c
25. కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| i) రథకార | a) రాజుకి చెల్లించే పన్ను |
| ii) బలి | b) గ్రామాల సముదాయం |
| iii) విస్ | c) పురాలను నాశనం చేసేవారు |
| iv) పురందర్ | d) రథాలు తయారు చేసేవారు |

    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-c, ii-a, iii-b, iv-d
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-b, ii-d, iii-a, iv-c
26. రుగ్వేదంలో కింది ఏ నదులను పేర్కొన్నారు?

**రుగ్వేదంలో పేర్కొన్న వివిధ నదులు**

| నది పాతపేరు | కొత్తపేరు |
|---|---|
| గోమతి | గోమల్ |
| కుభా | కాబుల్ |
| సింధు | ఇండస్ |
| శతుద్రి | సట్లెజ్ |
| పురుష్ణి | రావి |
| వితస్థి | జీలం |
| సరస్వతి | ఘగ్గర్ |
| విపాస | బియాస్ |
| అశ్విని | చినాబ్ |
| జమున | యమున |

    ఎ) గోమతి బి) సింధూ
    సి) శతుద్రి డి) గంగ
    1) ఎ, బి 2) బి, డి
    3) ఎ, సి 4) పైవన్నీ
27. రుగ్వేదం ప్రకారం భారత రాజకీయ స్వరూపాన్ని ఆరోహణ క్రమంలో అమర్చండి.
    1) రాష్ట్ర, జన, విస్, గ్రామ, కుల
    2) జన, విస్, గ్రామ, కుల, రాష్ట్ర
    3) విస్, జన, గ్రామ, కుల, రాష్ట్ర
    4) కుల, గ్రామ, విస్, జన, రాష్ట్ర
28. ఆర్యుల ఆకాశ దేవత ఎవరు?
    1) జ్యూస్/ ద్యూస్ 2) కృషివల
    3) ఇంద్ర 4) పుషాణ్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2 | 7-4 | 13-4 | 19-1 | 25-1 |
| 2-2 | 8-3 | 14-4 | 20-4 | 26-4 |
| 3-2 | 9-4 | 15-2 | 21-1 | 27-4 |
| 4-1 | 10-1 | 16-1 | 22-1 | 28-1 |
| 5-3 | 11-1 | 17-3 | 23-4 | |
| 6-1 | 12-3 | 18-1 | 24-2 | |

### మరికొన్ని...

1. కింది అంశాలను జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| i) సాంఖ్య | a) ఉలూక కణాద |
| ii) వైశేషిక | b) పతంజలి |
| iii) న్యాయ | c) కపిల |
| iv) యోగ | d) గౌతమ |
| v) పూర్వమీమాంస | e) జైమిని |
| vi) ఉత్తరమీమాంస | f) బాదరాయణ |

   1) i-c, ii-a, iii-d, iv-b, v-e, vi-f
   2) i-b, ii-d, iii-a, iv-c, v-f, vi-e
   3) i-f, ii-e, iii-b, iv-d, v-a, vi-c
   4) i-e, ii-c, iii-f, iv-b, v-a, vi-d
2. కిందివాటిలో సరైనవి ఏవి?
   ఎ) వ్యవసాయేతర ఉత్పత్తులపై చెల్లించే పన్నును శుల్క అంటారు.
   బి) రాజుకు వ్యక్తిగతంగా చెల్లించే పన్ను/ బహుమతిని బలి అంటారు.
   సి) వ్యవసాయ ఉత్పత్తులపై చెల్లించే పన్నును భాగ అంటారు.
   డి) పచ్చికబయళ్లను ఉర్వర అంటారు.
   1) ఎ, బి, సి 2) సి, డి
   3) ఎ, సి, డి 4) పైవన్నీ
3. ఆర్యులు 'మాధ్యానియా'కి చెందినవారని అభిప్రాయపడింది?
   1) తిలక్ 2) ఎ.సి.దాస్
   3) పి.గిల్స్ 4) మాక్స్ ముల్లర్
4. అపౌరుషేయాలు అంటే?
   1) ఉపనిషత్తులు 2) పురాణాలు
   3) వేదాలు 4) బ్రాహ్మణికాలు
5. వేదం అంటే?
   1) భగవంతుడు 2) దైవసంబంధం
   3) జ్ఞానం 4) భక్తులు
6. గ్రామ పెద్దకు ఉన్న పేరు?
   1) ముఖ్య 2) ప్రముఖ
   3) రాజు 4) గ్రామిణి

**సమాధానాలు:** 1-1 2-1 3-4 4-3 5-3 6-4

## Para Jumbles

Parajumbles are known by many names. They are called jumbled sentences or paragraph jumbles as well. In such types of questions, you are given a list of sentences and you would be told to arrange them in a way so that they form a meaningful paragraph.

**Here are some of the tricks:**

Read the sentences closely to get the main idea of the small passage.

The author makes a statement about a topic in one of the sentences in one of the four sentences. Identify that sentence and place it at the beginning of passage and then try to find the support statement for the subject and then arrange the remaining sentences.

But, one of the best ways to solve these type of questions is by eliminating the options.

# Arrange the sentences in the right order

## IBPS Exams Special — English

***Directions (Qs. 1 - 13):*** *Sentences of a paragraph are given below in jumbled order. Arrange the sentences in the right order to form a meaningful and coherent paragraph.*

1. P. Education is a purposeful activity directed at achieving certain aims, such as transmitting knowledge or fostering skills and character traits.
   Q. Some theorists require that education results in an improvement of the student while others prefer a value-neutral definition of the term.
   R. These aims may include the development of understanding, rationality, kindness, and honesty.
   S. Various researchers emphasize the role of critical thinking in order to distinguish education from indoctrination.
   A) PQRS B) PRSQ C) QRSP
   D) SRPQ E) SPRQ
   *Ans: B*

2. P. The word plays a prominent role in James Joyce's Ulysses and is also associated with Nietzsche.
   Q. Metempsychosis, in philosophy, is the transmigration of the soul, especially its reincarnation after death.
   R. Another term sometimes used synonymously is palingenesis.
   S. The term is derived from ancient Greek philosophy, and has been recontextualised by modern philosophers such as Arthur Schopenhauer and Kurt Godel; otherwise, the term transmigration is more appropriate.
   A) PRQS B) PQRS C) QPSR
   D) QSPR E) QRSP
   *Ans: D*

3. P. These were confederations that jointly handled the foreign and military affairs for the member cities.
   Q. On the other hand, the cities themselves were largely represented in the leagues by the wealthy elites.
   R. Their internal structure was democratic with respect to the member cities, that is, each city within the league had weight roughly proportional to its size and power.
   S. During the 3rd century BC, the political center of gravity in Greece shifted from individual city-states to leagues, such as the Aetolian League and the Achaean League.
   A) SPRQ B) PQRS C) SRPQ
   D) PRQS E) QRSP
   *Ans: A*

4. P. The nature of the relationship among the member states constituting a confederation varies considerably.
   Q. A confederation (also known as a confederacy or league) is a union of sovereign groups or states united for purposes of common action.
   R. Usually created by a treaty, confederations of states tend to be established for dealing with critical issues, such as defense, foreign relations, internal trade or currency, with the central government being required to provide support for all its members.
   S. Confederation represents a main form of intergovernmentalism, which is defined as any form of interaction around states which takes place on the basis of sovereign independence or government.
   A) QSPR B) PRSQ C) QRSP
   D) SRPQ E) SPQR
   *Ans: C*

5. P. Federalism differs from confederalism, in which the general level of government is subordinate to the regional level, and from devolution within a unitary state, in which the regional level of government is subordinate to the general level.
   Q. It represents the central form in the pathway of regional integration or separation, bounded on the less integrated side by confederalism and on the more integrated side by devolution within a unitary state.
   R. Federalism in the modern era was first adopted in the unions of states during the Old Swiss Confederacy.
   S. Federalism is a mixed or compound mode of government that combines a general government with regional governments in a single political system, dividing the powers between the two.
   A) SRPQ B) PSQR C) SPQR
   D) RPSQ E) QPRS
   *Ans: A*

6. P. He was the spiritual successor of the 23rd Tirthankara Parshvanatha. Mahavira was born in the early part of the 6th century BCE into a royal Kshatriya Jain family in ancient India.
   Q. Mahavira abandoned all worldly possessions at the age of about 30 and left home in pursuit of spiritual awakening, becoming an ascetic.
   R. Mahavira also known as Vardhamana, was the 24th Tirthankara (supreme preacher) of Jainism.
   S. His mother's name was Trishala and his father's name was Siddhartha. They were lay devotees of Parshvanatha.
   A) RSPQ B) RQSP C) RPQS
   D) RPSQ E) SRPQ
   *Ans: D*

7. P. Secularism is the principle of seeking to conduct human affairs based on secular, naturalistic considerations.
   Q. The term "secularism" has a broad range of meanings, and in the most schematic, may encapsulate any stance that promotes the secular in any given context.
   R. It may connote anti-clericalism, atheism, naturalism, non-sectarianism, neutrality on topics of religion, or the complete removal of religious symbols from public institutions.
   S. Secularism is most commonly defined as the separation of religion from civic affairs and the state, and may be broadened to a similar position seeking to remove or to minimize the role of religion in any public sphere.
   A) PQRS B) PSQR C) SPQR
   D) QPSR E) RSPQ
   *Ans: B*

8. P. In an even narrower sense, atheism is specifically the position that there are no deities.
   Q. Less broadly, atheism is a rejection of the belief that any deities exist.
   R. Atheism, in the broadest sense, is an absence of belief in the existence of deities.
   S. Atheism is contrasted with theism, which in its most general form is the belief that at least one deity exists.
   A) RSPQ B) RPQS C) RQPS
   D) RQSP E) SQPR
   *Ans: C*

9. P. Endangered species may be at risk due to factors such as habitat loss, poaching and invasive species.
   Q. Many nations have laws that protect conservation-reliant species which, for example, forbid hunting, restrict land development, or create protected areas. Some endangered species are the target of extensive conservation efforts such as captive breeding and habitat restoration.
   R. The International Union for Conservation of Nature (IUCN) Red List lists the global conservation status of many species, and various other agencies assess the status of species within particular areas.
   S. An endangered species is a species that is very likely to become extinct in the near future, either worldwide or in a particular political jurisdiction.
   A) SRPQ B) SPRQ C) QRSP
   D) PQRS E) RPQS
   *Ans: B*

10. P. But when trees are logged and the forest is burned, that carbon is released into the atmosphere at alarming rates.
    Q. The Amazon rainforest plays an important part in regulating the world's oxygen and carbon cycles.
    R. It produces roughly 6 percent of the world's oxygen and has long been thought to act as a carbon sink, meaning it readily absorbs large amounts of carbon dioxide from the atmosphere.
    S. Recent research has suggested that these forests might actually be emitting more carbon dioxide than they're absorbing.
    A) QRPS B) SPRQ C) SPQR
    D) QRSP E) SRQP
    *Ans: A*

11. P. Albert Einstein, (born March 14, 1879, Ulm, Württemberg, Germany - died April 18, 1955, Princeton, New Jersey, U.S.), German-born physicist who developed the special and general theories of relativity and won the Nobel Prize for Physics in 1921 for his explanation of the photoelectric effect.
    Q. His father, Hermann Einstein, was originally a featherbed salesman and later ran an electrochemical factory with moderate success.
    R. Einstein's parents were secular, middle-class Jews.
    S. Einstein is generally considered the most influential physicist of the 20th century.
    A) PQSR B) QSPR C) SRPQ
    D) PSRQ E) PRQS
    *Ans: D*

12. P. Beginning in the 1960s, close ties with the Soviet Union enabled the Indian Space Research Organisation to rapidly develop the Indian space program and advance nuclear power in India even after the first nuclear test explosion by India on 18 May 1974 at Pokhran.
    Q. More IITs were soon opened in Bombay, Madras, Kanpur and Delhi as well in the late 1950s and early 1960s along with the regional RECs (now National Institutes of Technology - NIT).
    R. The Indian Institute of Technology (IIT)—conceived by a 22-member committee of scholars and entrepreneurs in order to promote technical education—was inaugurated on 18 August 1951 at Kharagpur in West Bengal by the Minister of Education Maulana Abul Kalam Azad.
    S. After independence, Jawaharlal Nehru, the first prime minister of India, initiated reforms to promote higher education and science and technology in India.
    A) PQRS B) QPSR C) SRPQ
    D) SRQP E) SQPR
    *Ans: D*

13. P. Following India's independence, he became the First Minister of Education in the Indian Government.
    Q. He is commonly remembered as Maulana Azad; the word Maulana is an honorific meaning 'Our Master' and he had adopted Azad (Free) as his pen name.
    R. His contribution to establishing the education foundation in India is recognised by celebrating his birthday as National Education Day across India
    S. Abul Kalam Ghulam Muhiyuddin Ahmed bin Khairuddin Al-Hussaini Azad (11 November 1888 – 22 February 1958) was an Indian independence activist, Islamic theologian, writer and a senior leader of the Indian National Congress.
    A) SPQR B) PSQR C) SRPQ
    D) QPSR E) RPSQ
    *Ans: A*

*These model questions were prepared by subject experts of **Career Power**, Hyderabad*

(c) eenadu

